# సంక్షిప్త



## బడి

స్కూళ్ళు తెరిచే రోజు దగ్గర పడింది.

ఊళ్ళో చదువుల అమ్మకాల జోరు కూడా ఇప్పుడిప్పుడే పుంజుకుంటోంది.

వంటిగాడ్ని ఈ సంవత్సరం బళ్ళో ఎలాగైనా వేసెయ్యాలనుకున్నాను. ఒక్కగానొక్క కొడుక్కి ఈ మాత్రం ఫీజులు పెద్ద సమస్యగా నాకు తోచలేదు.

మా వూళ్ళో చిన్న, చితకా ప్రైవేటు సంతుళ్ళ స్కూళ్ళు లెక్క తీసేసినా బాగా ఎస్టాబ్లిష్ అయి, బూస్టప్ చేసుకున్నవి. మొత్తానికి పది దాకా కాన్వెంటులున్నాయి.

వీటన్నిటికీ తోడు ఒక పెద్ద ఫ్యాక్టరీ తాలూకు పబ్లిక్ స్కూలు కూడా వుంది.

మా ఆవిడకి ఆ పబ్లిక్ స్కూలు మీద బాగా ఆశ. నెలకి ఫీజు 125 రూపాయలు అయినా అక్కడ చేర్పిస్తే కొడుక్కి నీట్‌గా డ్రస్ చేసి, వాడు బూట్లను టకటకలాడిస్తూ భావి కలెక్టర్‌లా వెళ్తుంటే సంబరపడాలని బోల్డంత మోజు. ఆవిడగారిచెందుకు కాదనాలని ముందుగా ఆ పబ్లిక్ స్కూలులోనే ట్రై చేసాను. అవుటర్స్‌కి సీట్లు లేవు పొమ్మన్నారు. పెద్ద రికమెండేషన్ కోసం ప్రయత్నించి దొరక్క ఆశ వదిలేసాను.

కాన్వెంటు రేట్లు దారుణంగా వున్నా విపరీతమైన రద్దీ. ఒకరి రికమెండుబుల్ స్కూలుంది. 75 రూపాయలు ఫీజు. కరస్పాండెంట్ గారితో ఇంటర్వ్యూ దొరకడానికి రెండు గంటలు పట్టింది. అబ్బాయికి సీటిస్తాం-కానీ ఒక షరతు అన్నారు. ఈ సంవత్సరం పెంచబోయే క్రొత్త సెక్షన్లకి ఫర్నిచర్ కొనడానికి డొనేషన్ రూపంలో వెయ్యి రూపాయలు కావాలన్నారు. నా గుండె ఝల్లు మంది.

ఇంకా ఒకటికి రెండు స్కూళ్ళు తిరిగాను. వాళ్ళూ ఏదో చెప్పుకుంటూ వచ్చారు. నా గుమస్తా జీతానికి అప్పో, సొప్పో చేసి సీటు సంపాదించడం పెద్ద కష్టం కాదు. కానీ, ఎందుకో ఆ వాతావరణమే నాకు నచ్చ లేదు. నెలకి 50కి తగ్గని ఫీజులు. బిజినెస్ వాతావరణం. ఆ కాన్వెంటు ప్రాంగణాలే నా మనస్సును ఎక్కడో సుతిమెత్తగా దెబ్బకొదుతున్నాయి.

నా కాళ్ళు నాకు తెలీకుండానే గవర్నమెంటు స్కూలు వైపు నడిచాయి. అక్కడ నాలుగైదు పాకలు, వాటి మధ్య ఒక చెట్టు ఆ చెట్టుకి గంట, ఆ గంట మ్రోగుతూ వుంది. నాకూ దానికీ ఏదో పూర్వ సంబంధం వున్నట్టు తోచింది. అక్కడ రద్దీ లేదు, ఒక్కో క్లాసులో సట్టుమని పది మంది పిల్లల్లేరు. నేనింకేమీ ఆలోచించలేదు. హెడ్మాష్టరు రూం వైపునడిచాను అప్లికేషన్ ఫారం తీసుకోవడానికి!

—వైబోయిన సత్యనారాయణ

సూర్యుడికి జన్మనివ్వటానికి పూర్వాంబరం పురిటి నొప్పులతో బాధపడుతోంది.

141 అప్ కోరమేండల్ ఎక్స్‌ప్రెస్‌కి క్లియరెన్స్ ఇచ్చే హడావిడిలో తిరుగుతున్న స్టేషన్ మాష్టరు, ప్లాట్‌ఫాం స్తంభానికి జారబడి కూర్చున్న అప్పలకొండని చూసి ఆగిపోయాడు. అప్పలకొండ స్టేషన్ కళాసీ. చాలా దిగులుగా కనబడింది అతని మొహం. నిండు గర్భిణి అయిన అతని భార్య దగ్గరలోనే ప్లాటుఫాం మీద పడుకుని వుంది.

"కొంప మునిగి పోయిందండీ బాబుగారు." స్టేషన్ మాష్టర్ని చూసి భోరుమని ఏడ్చాడు అప్పలకొండ. "దీని కడుపులోని బిడ్డ అడ్డం తిరిగిందట. కడుపు కొయ్యాలట."

"మరి యిక్కడ వుండిపోయావేంటి?"

"పాసింజరు బండి గురించండి. కార్లో తీసికెళ్ళకూడదట."

మరో మూడు గంటలకి గాని పాసింజరు రాదు. వచ్చినా ఆ బండి బెజవాడ చేరుకొనేదెప్పుడో...

మెడలోని ఏసు క్రీస్తు శిలువని కళ్ళకద్దుకొని

## యువతరం

విద్యార్థులే సెలవులు సెల్ఫ్ డిక్లేర్ చేసుకోవడం వలన నేను ఇంటికి వెళ్ళాల్సి వచ్చింది. ఇది మా యూనివర్సిటీలో మామూలైన విషయం. బ్యాగ్ సర్దుకుని బస్టాండు కెళ్ళాను. పది నిమిషాల్లో వస్తుందని కంట్రోలర్ చెప్పిన ఆ బస్సు పగలు దాటినా పత్తా లేదు.

అయిదు గంటలకు వచ్చిన ఆ బస్సు ఎక్కడంలో అయిదు సెకన్లు ఆలస్యం చేయడంతో, ఒళ్ళంతా అమృతాంజనం రుద్దుకోవాల్సి రావడం ఖాయం అనుకున్నాను.

డ్రైవర్ గారి దకూతనం (లగేజి తెచ్చుకున్న ప్రయాణీకుల విషయంలో), కండక్టర్ గారి కరుకుతనం (టికెట్స్... టికెట్స్... అని కర్ణపుటాలు అదిరేట్టు అరవడంలో), ఫిమేల్ పాసెంజర్ల సైటింగులు, ఇత్యాది సీన్ల అనంతరం బస్సు ఊరిని చేరింది.

అంగుళం మందంతో చేరిన దుమ్మును అరగదీసే ప్రయత్నాన్ని ఆపుకొని ఇంటివైపు దారితీశాను. ఫర్లాంగు దూరం నడిచేసరికి పాటలు, నినాదాలు వినబడసాగాయి. నడక వేగాన్ని, కర్ణ గ్రహణ సామర్థ్యాన్ని పెంచడం వలన అది వీరమల్లు విజయ ప్రదర్శన అని తేలింది.

ట్రాక్టర్ ట్రాలీలో కిక్కిరిసిన కుర్రాళ్ళు తమకంతో నినాదాలు చేస్తున్నారు. వారంతా గొంతు వరకు తాగున్నారన్న సంగతిని వారి చేష్టలు చూసి చెప్పవచ్చు. వీరమల్లు ట్రాలీ ముందు భాగంలో నిల్చుని ఏదో మాట్లాడుతున్నాడు. చుట్టూ జనం జోరీగల్లా మూగి వున్నారు. ట్రాక్టర్ ముందు కొందరు తెలుగు సినీ హీరోల్ని యాక్షన్లను (తెలుగు) అనుకరిస్తూ గంతులేస్తున్నారు. కొందరు తప్పట్లు కొడుతున్నారు.

డ్రైవర్ ఒళ్ళు గాల్లో తేలి ముందున్న గాడీని గమనించలేదు. గాడీకి కోపమొచ్చి ఓ కుర్రాడి బాడీని కోరింది. వాడు ఇంజన్, ట్రాలీల మధ్య లింక్‌పై నుంచి ఎగిరి కింద పడ్డాడు. వాడి దేహంపై నుంచి ట్రాలీ యొక్క వీల్సు విజయ విహారం చేశాయి.

వీరమల్లుకు మల్లే...

కుర్రాడే ట్రాక్టర్‌కు ఎదురొచ్చాడని, వారి తప్పేమీ లేదని వీరమల్లు మనుషులు వాదించారు. సానుభూతిని వర్షించారు. డబ్బులు కురిపించారు. ఆ కుర్రాడి విధవ తల్లి నోరు మూయించారు.

ఆవేశపడ్డ నన్ను అణచడానికి వీరమల్లుకు అయిదుగురు మనుషులు కావల్సి వచ్చింది. మా నాన్నకు గాభరా హెచ్చింది. ఫలితంగా నేను తిరిగి హాస్టలుకు రావల్సి వచ్చింది.

విషయాన్ని విన్న నా మిత్రులు నాపై మిక్కిలి కోపగించారు. చిదక బాదకుండా వదలినందుకు వీరమల్లును పొగుడుతూ చిన్న సైజు లెక్చరిచ్చారు.

వారం రోజుల తరువాత..., వీరమల్లుకు మంత్రి పదవిచ్చారన్న పేపర్ న్యూస్ కంటే, సెమినార్‌లో యువతరం బాధ్యతల మీద నా మిత్రులు తెగవాగడం నాకు భలే ఆశ్చర్యాన్ని కల్గించింది.

-ఎడమ శ్రీనివాసరెడ్డి

